

జైజై గణేశా..

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లోని బొజ్జ గణపయ్యలను భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారుతున్నాయి.

– రాజేంద్రనగర్ జోన్ బృందం


హుడా కాలనీలో


అలకాపూర్ ఎంజీ పార్కులో..


శివరాంపల్లిలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు


శంషాబాద్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు


మణికొండ జన్మభూమి కాలనీలో


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి


వినాయక్‌నగర్‌లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న మహిళలు


నార్సింగిలో వినాయక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్


మణికొండ వినాయకుడి పూజలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి


పిల్లోనిగూడలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు


బుద్వేల్‌లో గణేష్ విగ్రహం వద్ద స్థానికులు


బండ్లగూడ జాగీరులో వినాయకుడి పూజల్లో పాల్గొన్న యువకులు


వివేకానంద కాలనీలో..

జోహార్.. వైఎస్సార్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివరాంపల్లి బుద్వేల్ చౌరస్తాలోని విగ్రహాల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని వైఎస్సార జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, శ్యామ్, వర్రీ లలిత్, సోమ సీను, ప్రభాకర్ రెడ్డి, నరసింహ, శ్రీకాంత్ ముదిరాజ్ పాల్గొన్నారు.


బుద్వేల్‌లోని విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


శివరాంపల్లిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద అభిమానులు

వట్టినాగులపల్లిలో..

మణికొండ: పేదలకు ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వట్టినాగులపల్లిలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్‌రెడ్డి, శేఖర్, దర్శన్, అరుణ్‌కుమార్, సాయికిరణ్, రాకేష్, దీపక్ చారి, బాల కృష్ణ పాల్గొన్నారు.


వట్టినాగులపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం

శంషాబాద్: ఈ నెల 26 కందుకూరులో నిర్వహించనున్న టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.దేవేందర్, రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎ. గోపాల్ పిలుపునిచ్చారు. బాబూజగ్జీవన్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో పలువురు మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీడబ్ల్యూజేఎఫ్ పని చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా జర్నలిస్టుల డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వాలు మినమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, భానుమూర్తి, నర్సింహాయాదవ్, యాదగిరి, శ్రీనివాస్, రాచమల్ల, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దేవేందర్

కాలు విరిగిందని మనస్తాపం..

హిమాయత్‌సాగర్‌లోకి దూకి యువకుడి గల్లంతు

రాజేంద్రనగర్: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు హిమాయత్‌సాగర్‌లో దూకి గల్లంతైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై మామిడి కిశోర్ వివరాల మేరకు.. రాజేంద్రనగర్ పీడీపీ చౌరస్తా ప్రాంతంలోని డ్రీమ్ అల్రైట్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న మహ్మద్ నూరుద్దీన్ కుమారుడు ఆరీఫ్ (22) గతేడాది డిగ్రీ పూర్తి చేశాడు. రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. రోడ్డు ప్రమాదం కారణంగా తన జీవితం నాశనం అయ్యిందంటూ తరుచూ ఆవేదన చెందేవాడు. మంగళవారం మధ్యాహ్నం ర్యాపిడోను హిమాయత్‌సాగర్ వరకు బుక్ చేశాడు. ఓటీపీ చెప్పి ఇంట్లోనే సెల్‌ఫోన్ పెట్టి వెళ్లాడు. హిమాయత్‌సాగర్‌లోకి వెళ్లకుండా ఈ ప్రాంతంలో కంచెను ఏర్పాటు చేశారు. డ్యామ్ వద్ద గేటును మూసి ఉండటంతో గేట్ పక్కనే వాకర్ పెట్టి కంచె పైనుంచి హిమాయత్‌సాగర్‌లోకి దూకాడు. దీన్ని గమనించిన వాహనదారులు డయల్ 100కు ఫోన్ చేసి విషయాన్ని తెలిపారు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బందిని సంఘటన స్థలానికి రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.


ఆరీఫ్

తుది ఓటరు జాబితా ప్రదర్శన

శంషాబాద్ రూరల్: మండల పరిధిలోని గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితాను మంగళవారం ప్రదర్శించారు. అభ్యంతరాల అనంతరం తుది జాబితా రూపొందించారు. వార్డుల వారీగా జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలను మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల వద్ద పెట్టారు.

వ్యక్తి అదృశ్యం

శంషాబాద్ రూరల్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. లక్ష్మీతండాకు చెందిన జటావత్ శ్రీనివాస్(35) మన్సాన్‌పల్లి చౌరస్తాలో ఆటో మొబైల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ నెల 1న మధ్యాహ్నం దుకాణానికి వెళ్తుండగా అతడి భార్య శాంతి తాను కూడా వస్తానని చెప్పగా వద్దంటూ వారించాడు. ఈ విషయంలో ఇద్దరూ గొడవపడ్డారు. తర్వాత అతను ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కాసేటికి అతనికి భార్య ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. స్నేహితులు, బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడతో మంగళవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.


శ్రీనివాస్

గోల్కొండలో సీపీ పర్యటన


రాజువస్తాద్, ఆబేద్‌లతో నగర కొత్వాల్ సీపీ ఆనంద్

గోల్కొండ: నగరంలో ప్రస్తుతం హిందూ ముస్లింల పండుగలతో ఆధ్యాత్మిక వాతావరణంలో విరజిల్లుతుందని నగర పోలీస్ కమిషనర్ సీపీ ఆనంద్ అన్నారు. మంగళవారం ఆయన గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన గోల్కొండ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిలాద్–ఉన్–నబీ ఓవైపు వినాయక ఉత్సవాలు మరో వైపు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. అయితే ఇరు వర్గాల ప్రజలు ఎంతో సమ్యమనంతో వ్యవహరిస్తూ పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎస్.రాజువస్తాద్, అధ్యక్షుడు ఆబిద్, కార్యదర్శి ఇలియాస్ ఆలీ, సభ్యులు మహ్మద్ షానవాజ్‌ఖాన్, నర్సింహులు, వీఎస్ రాజు తదితరులున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర సూచించారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్టేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 14వ డివిజన్‌లోని జేఎస్ఎస్‌యూఆర్ఎం కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ వి.కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్రా బయలుదేరిన యాత్రికులు

శంషాబాద్: నగరానికి చెందిన పలువురు మంగళవారం శంషాబాద్ విమనాశ్రయం నుంచి ఉమ్రా యాత్రకు బయలుదేరారు. అల్‌మిజాన్ యాత్ర సంస్థ నిర్వాహకుడు ఫయాజ్ అలీ పర్యవేక్షణలో ఉమ్రా యాత్ర బృందం బయలుదేరింది. ప్రతి మాసంలో రెండు పర్యాయాలు ఉమ్రా బృందాలు మూడు రాష్ట్రాల ప్రజలు బయలుదేరుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఉమ్రాకు వెళ్తున్న వారిని బంధువు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.


విమానాశ్రయంలో ఉమ్రా యాత్రికులు


రెండవ స్థానంలో నిలిచిన ధరుణ్

ఆర్చరీ పోటీల్లో సత్తా

మణికొండ: కేరళ కేంద్రంగా జరిగిన జాతీయ ఆర్చరీ క్రీడా పోటీలో నార్సింగి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన క్రీడాకారుడు రాణించాడు. అండర్–17 విభాగంలో ధరుణ్ 60 మీటర్ల లక్ష్యాన్ని ఛేదించి ప్రతిభ చాటాడు. ఫైనల్ పోటీలో 60 మీటర్ల రౌండ్‌లో పలువురు క్రీడాకారులతో తలపడిన ధరుణ్ రెండవ స్థానంలో నిలిచినట్లు కోచ్ స్వామి వెల్లడించారు.

విద్యార్థి సంఘం నిరసన

రాయదుర్గం: హెచ్‌సీయూ క్యాంపస్‌లోని సెంటర్ ఫర్ ది ఇంటిగ్రేటెడ్ స్టడీస్ విద్యార్థులకు పూర్తిస్థాయి మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు. అంతకుముందు విద్యార్థులు ర్యాలీగా సీఐఎస్ డైరెక్టర్ భవనం వద్ద వచ్చి బైఠాయించి నినాదాలు చేశారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఉమేష్ అంబేద్కర్, ప్రధాన కార్యదర్శి నిహాద్, ఉపాధ్యక్షుడు ఆకాష్, జాయింట్ సెక్రెటరీ త్రివేణి, కల్చరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, వివిధ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఉమేష్ అంబేద్కర్ మాట్లాడుతూ తరగతి గదులు, రీడింగ్ రూమ్, ఫర్నీచర్, వాటర్‌కూలర్లు, వాష్ రూమ్స్, ల్యాబ్ మరమ్మతులు చేయించాలని కోరారు. ప్రతి కోర్సులో పూర్తి స్థాయి ఫ్యాకల్టీని నియమించాలని డిమాండ్ చేశారు. సీఐఎస్ లైబ్రరీలో అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.



క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

గోల్కొండ: క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టోలిచౌకీ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. మంగళవారం టోలిచౌకీ వీనస్ హైస్కూల్‌లో జరిగిన విద్యార్థుల ప్రమాణస్వీకారోత్సవానికి హాజరై విద్యార్థులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విషయాలపై అవగాహన ఏర్పర్చుకుంటున్నారన్నారు. ఓ వైపు చదువులో విశేష ప్రతిభకనబరుస్తునే మరో వైపు టీం, వ్యక్తిగత క్రీడల్లో సైతం సత్తా చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టోలిచౌకీ ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్‌నాయక్, వీనస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మహ్మద్ హిదాయత్ ఆలీఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తికుంట చెరువు పరిశీలన


పత్తికుంట చెరువు వద్ద గజరావు భూపాల్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని పత్తికుంట చెరువును సోమవారం రాత్రి సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుల నిమజ్జనం, ట్రాఫిక్ విషయాలను అడిగి తెలుసుకున్నారు. 7,9వ రోజుల్లో అత్యధికంగా గణనాథులను నిమజ్జనానికి తీసుకురానున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడి సూచనలు, సలహాలను అందించారు. రాజేంద్రనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి రానున్న గణనాథుల ఊరేగింపు సందర్భంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. ఆయన వెంట ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, రాజేంద్రనగర్ డివిజన్ డీసీపీ, ఏసీపీలు బాలాజీ, శ్రీనివాస్ ఉన్నారు.

కుట్రపూరితంగానే సీబీఐ విచారణ

మైలార్‌దేవ్‌పల్లి: కాళేశ్వరంపై సీబీఐ విచారణ అనేది ఒక పార్టీపైన జరుగుతున్న దాడి కాదని తెలంగాణను ఎడారిగా మార్చే విద్రోహ చర్య అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తూ కేసీఆర్‌పై సీబీఐ కేసు అంటూ తెలంగాణ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాముయాదవ్, రాఘవేందర్‌యాదవ్, సూర్యం, రాజేష్‌యాదవ్, ఈర్లపల్లి ప్రవీణ్, ఆప్కో రాజు, జగదీష్, జి.రాజు, సరికొండ దుర్గేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.


దుర్గానగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్సింగి పరిధిలో..

మణికొండ: సీబీఐ విచారణ పేరుతో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీ సేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం అన్నారు. మంగళవారం నార్సింగి అంబేద్కర్ చౌరస్తా, మణికొండ మర్రిచెట్టు చౌరస్తాల వద్ద పార్టీ నాయకులతో కలిసి నిరసన, రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నిజాముద్దీన్, రవియాదవ్, వరదాచారి, ముత్యాలు, మల్లేష్, గణేష్‌ముదిరాజ్, జి.నరేందర్, కె.ధన్‌రాజ్, రూపారెడ్డి, మల్యాద్రినాయుడు, లక్ష్మన్‌రావు, విఠల్ పాల్గొన్నారు.

బండ్లగూడ చౌరస్తాలో..

బండ్లగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు నిరంకుశ పాలన అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుకోళ్ల నాగరాజ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేసీఆర్‌పై ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు.


నార్సింగి ప్రధాన రోడ్డులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ధర్నా చేస్తున్న నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు